పెన్ పవర్
ప్రకాశం

# హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది



**– మంత్రి డాక్టర్ డోలా**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 31**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం కొండపి నియోజకవర్గం, మర్రిపూడి మండలం, చిలంకూరు గ్రామంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధంగా అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్ధికంగా సంక్షోభంలోనికి నెట్టినా సమర్ధవంతమైన నాయకత్వంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఎన్డిఏ కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు మంత్రి అన్నారు. హామీల్లో భాగంగా పింఛన్ ను పెంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే అందచేయడం జరుగుచున్నదన్నారు. ఒకటవ తేదీ ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజే పింఛన్ అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అలాగే త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ క్రింద కేంద్ర ప్రభుత్వ ఇచ్చే మొత్తంతో కలిపి 20 వేల రూపాయలు, కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్.సి, బిసి లబ్దిదారులకు మూడు లక్షల రూపాయలు, ఎస్.టి లబ్దిదారులకు మూడు లక్షల 25 వేలు, ఓసి లకు రెండు లక్షల 50 వేలు ఇంటి నిర్మాణానికి ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ నెలకు 4 వేలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. దివ్యాంగులకు 6 వేల నుండి 15 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 10 వేలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,718 కోట్ల రూపాయలు పెన్షన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లాలో 124 కోట్ల రూపాయలు, కొండపి నియోజక వర్గంలో 18 కోట్ల 19 లక్షల 88 వేల రూపాయలు, మర్రిపూడి మండలంలో 2 కోట్ల 38 లక్షల 71 వేలు, చిలంకూరు గ్రామంలో 10 లక్షల 6 వేల 500 రూపాయలు పెన్షన్ రూపంలో ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. నియోజక వర్గంలో రోడ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యతఇస్తూ రోడ్డు మరమ్మతులు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. పొగాకు రైతులకు ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఎంపీడీవో జగదీశ్వర రావు, తహసీల్దార్ జ్వాలా నరసింహారావు , ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్య ఉన్నతికి

# ప్రభుత్వ పెద్ద పీట

ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే ఏలూరి

-16 పనులకు గాను రూ.1,13,85,000


-మౌలిక వసతులకు భారీగా నిధులు కేటాయింపు

-నిధులతో పాఠశాలలో ప్రహరీ,మరుగుదొడ్ల

-భవనాల మరమ్మత్తులకు నిధులు

-హార్షం వ్యక్తం చేస్తున్న మేధావులు, విద్యావంతులు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 31**

గ్రామీణ విద్య ఉన్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో కూటమి ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది.దీనిలో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన దిశగా అడుగులు పడుతున్నాయి. సర్వ శిక్ష అభియాన్ పథకం కింద నియోజకవర్గానికి రూ.1,13,85,000 నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. పాఠశాలల అభ్యున్నతి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటల పరుస్తూ పాఠశాలలో మౌలిక కల్పించనుంది. పాఠశాలల రక్షణకు ప్రహరీ గోడల నిర్మాణం, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం, పలు పాఠశాలల్లో భవనాల మరమ్మత్తులకు ఈ నిధులు కేటాయించారు.

**మౌలిక వసతుల కల్పన ఇలా...**

పర్చూరు నియోజకవర్గంలో పాఠశాలల అభ్యున్నతి, విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి చేస్తున్నారు. పాఠశాలలో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, తరగతి గదుల మరమ్మత్తులకు 16 పనులకు ఈ నిధులు కేటాయించారు. ప్రధానంగా నియోజకవర్గంలో స్కూల్ ప్రహరీ గోడల నిర్మాణానికి రూ.56,25,000 వేలు మంజూరయ్యాయి. వాటిలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ పర్చూరు కు రూ.9,37,500 , దగ్గుబాడు ఉర్దూ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ రూ.9,37,500 , మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్నెపూడి రూ.9,37, 500, కొడవల వారి పాలెం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ కు రూ.9,37,500 , వీరన్న పాలెం మండల పరిషత్ రూ.9,37,500 , పర్చూరు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ రూ.9,37, 500 నిధులు విడుదలయ్యాయి. అలాగే మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.26,60,000 విడుదల య్యాయి వీటిలో..తీమిత పాడు మండల పరిషత్ బాయ్స్ మరుగుదొడ్లకు రూ.3,80,000, దగ్గుబాడు ఏబీ నగర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ బాయ్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ పర్చూరు బాయ్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, దగ్గుబాడు ఏబీ నగర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్ల్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000,గర్నపూడి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్ల్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, అడుసు మల్లి అంజయ్య మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్ల్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000 , బోడవాడ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్ల్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, నిధులు మంజూరయ్యాయి. పాఠశాలల మరమ్మత్తులకు రూ.18,00,000 ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో దగ్గుబాడు ఏబీనగర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ మరమత్తులకు రూ .6,00,000, దగ్గుబాడు ఉర్దూ మండల పరిషత్ ప్రైమ్ హై స్కూల్ మరమత్తులకు రూ .6,00,000, పర్చూరు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ మరమత్తులకు రూ.6,00,000 లు మంజూరయ్యాయి. అలాగే మోటుపల్లి స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి రూ. 13 లక్షలు ప్రభుత్వం విడుదల చేసింది. నిధులు విడుదల పట్ల మేధావులు,విద్యావంతులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మీ సేవలు మరువం మరువం

**– సుదీర్ఘ కాలం పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన ఎస్బీ డీఎస్పీ, నలుగురు ఏఆర్ సిబ్బందిని సన్మానించి, అత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 31**

పోలీస్ శాఖలో సుధీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి శనివారం పదవి విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ యన్.సురేష్ బాబు, ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏ.వెంకటేశ్వరరావు, వివి భాస్కర్ రెడ్డి, కె.వెంకట రంగారావు , కె. వి.రంగారెడ్డి లను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను అందచేసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు సుధీర్ఘకాలం పాటు నిబద్ధత, అంకితభావంతో అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమని, విధి నిర్వహణలో కేటాయించిన అన్ని విధులు సమర్ధవంతంగా పనిచేసి మంచి అధికారులుగా పేరు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. రిటైర్మెంట్ అనేది సేవకు ముగింపు కాదన్నారు. సాధారణ బందోబస్తు నుండి శాంతిభద్రతల పరిరక్షణ విధుల్లో ఏ.ఆర్ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఎటువంటి రిమార్కులు లేకుండా 35-43 సం.లు పోలీసుశాఖకు సేవలందించడం అభినందనీయమన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని, వచ్చిన డబ్బులను జాగ్రత్తగా ప్రణాళిక ప్రకారం ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, వై.పాలెం సీఐ ప్రభాకర్, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎఆర్ఎస్సై తిరుపతి స్వామి, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కల నెరవేర్చిన ఎమ్మెల్యే ఏలూరికి ప్రజల కృతజ్ఞతలు, పాలాభిషేకం

**– రూ.3.15 కోట్లు కేటాయించడం పట్ల హర్షం**

**తరలివచ్చిన పెద్దగంజాం చిన్నగంజాం పరిసర ప్రాంతాల ప్రజలు**

**దశాబ్దాల కల నెరవేర్చిన అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరి**

**తెలుగుదేశం పార్టీ నేత సుబ్బారెడ్డి బ్రహ్మారెడ్డి వెల్లడి**



**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ మే 31**

సముద్ర తీర ప్రాంతం చిన్నగంజాం, పెద్దగంజాం ప్రజల కల నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనేక ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని పెద్దగంజాం, రాజు బంగారు పాలెం వయా ఎన్టీఆర్ వారధి, పెద్దగంజాం కొత్తగొల్లపాలెం వరకు రోడ్డు నిర్మాణానికి రూ 3.15 కోట్లు మంజూరు పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఒప్పించి నిధులు మంజూరు చేయించిన అభిమాన నేత అభివృద్ధి ప్రదాత ఏలూరి కి సదా రుణపడి ఉంటామని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దగంజాం- రాజు బంగారు పాలెం గ్రామాల మధ్య ఎన్టీఆర్ వారధి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారిధిపై ఎమ్మెల్యే ఏలూరి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డి మాట్లాడుతూ అనేక ఏళ్లుగా సరైన రహదారి, బ్రిడ్జిలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఎమ్మెల్యే ఏలూరి నేనున్నానంటూ భరోసా ఇచ్చి ఎన్టీఆర్ వారధి నిర్మాణం చేపట్టారని వివరించారు. దశాబ్దాలుగా ఈ కల నెరవేరలేదని ఎమ్మెల్యే ఏలూరితోనే అది సాధ్యమైందన్నారు. ప్రజల అభిమానాన్ని చేరుకొని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి అని కొనియాడారు. ప్రజాసేవ అభివృద్ధి సంక్షేమంలో ఎమ్మెల్యే ఏలూరికి మించిన నాయకుడు లేరని వెల్లడించారు. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ఏలూరి ఉంటాడని , ఇచ్చిన మాటకు కట్టుబడి నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆసోది బ్రహ్మారెడ్డి, పర్చూరు నియోజవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు కోకి ఉదయ భాస్కర్ రెడ్డి , పెద్దగంజం సర్పంచ్ నక్కల కృష్ణ , తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ సీనియర్ నాయకులు వాటుపల్లి ఏడుకొండలు, మున్నవారిపాలెం ఎంపీటీసీ మున్నం నాగాంజ ,కొత్తపాలెం ఎంపీటీసీ రాంబాబు రెడ్డి , భోగిరెడ్డి కోటి రెడ్డి, ఆసోది వెంకట అంజి రెడ్డి, కొక్కిలిగడ్డ విష్ణు, మాచవరపు రాజేష్, కోడూరి శ్రీనివాసులు, గడ్డం



# కౌలు కార్డుల మంజూరులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్, మే 31**

కౌలు రైతులకు కార్డుల మంజూరులో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సి ఉందని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి చెప్పారు శనివారం నాడు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతులకే నాణ్యత ప్రమాణాలతో కూడిన కార్డులు అందించాలని సూచించారు అలాగే కౌలు కార్డులు 11 నెలలు మాత్రమే విలువ కలిగి ఉంటాయని, అదేవిధంగా కౌలు కార్డు పొందడం వల్ల కౌలుదారులకు భూమిపై ఎటువంటి హక్కులు అధికారాలు ఉండబోవని ఆయన స్పష్టం చేశారు మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ కౌలు కార్డు పొందడం వల్ల ప్రయోజనాలు, ప్రభుత్వం ద్వారా అందే రాయితీలు తదితర వాటి గురించి వివరించారు కౌలు రైతుల కు ఈ పంట నమోదు చేయాలని ఆయన గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు ఈ సమావేశంలో వీఆర్వోలు, వ్యవసాయ శాఖ సహాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చిన్న,చావా చంద్రశేఖర్





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 31**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయాన్నే చంద్రశేఖరపురం మండలంలో ప్రారంభమైంది జూన్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు సూచనల మేరకు చంద్రశేఖరపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తోట చిన్న మరియు రామాపురం గ్రామంలో క్లస్టర్ ఇంచార్జి చావా చంద్రశేఖర్ సచివాలయ సిబ్బందితో కలిసి ప స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా పింఛన్లు నగదును అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పొదిలి ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మందు బాబు

### అదుపులోకి తీసుకున్న పోలీసులు

**పొదిలి, పెన్ పవర్, మే 31**

స్థానిక ఆర్టీసీ డిపోలో ఒక మందుబాబు మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది గుంటూరు నుండి వచ్చిన ఒక ఒంటరి మహిళ తన స్వగ్రామమైన దర్శి మండలం కొత్తపల్లి కి వెళ్లేందుకుతన బంధువుల కోసం బస్ స్టేషన్ లో వేచి ఉండగా, మద్యం తాగిన ఒక వ్యక్తి ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు దీంతో భయపడిన ఒంటరి మహిళ తన బంధువులకు ఈ విషయాన్ని తెలియజేశారు అక్కడికి చేరుకున్న ఆమె బంధువులు అతనికి దేహశుద్ధి చేసి, ఆర్టీసీ సెక్యూరిటీ విభాగానికి అప్పగించారు సెక్యూరిటీ పోలీసులు మద్యం సేవించి ఉన్న వ్యక్తిని స్థానిక పోలీసులకు అప్పగించగా, అతన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సంఘటన బస్ స్టేషన్ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.



# ఒంగోలులో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం - మునిసిపల్

## మాజీ ఛైర్మన్ మంత్రి శ్రీనివాస రావు - ఘనంగా సినీ నటుడు కృష్ణ జయంతి





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 31**

భారతీయ సినీ చరిత్రలో కృష్ణ తన పేరు సువర్ణాక్షరాలతో లిఖించుకున్నారనీ, ఆయన స్థానం ఎప్పటికీ చెరిగిపోనిదిది, ఎన్నటికీ మాసిపోనిదని,అతి త్వరలో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించడం జరుగుతుందని ఒంగోలు మునిసిపల్ మాజీ ఛైర్మన్ మంత్రి శ్రీనివాస రావు అన్నారు. సూపర్ స్టార్, నటశేఖర కృష్ణ జయంతి కార్యక్రమం శనివారం ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహసమే తన ఊపిరిగా సినీ,రాజకీయ రంగాల్లో హీరో కృష్ణ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని ఆయన స్ఫూర్తి తోనే నేను రాజకీయాలలోకి వచ్చానని మంత్రి పేర్కొన్నారు. తేనె మనసులు చిత్రంతో సినీ అరంగేంట్రం చేసిన కృష్ణ మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన సంభాషణలు పలికేతీరు, హావభావలు ప్రదర్శించే విధానం, ఆహార్యం వంటి విషయాల్లో ఆయన తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అశేష అభిమానులకు దగ్గర చేసిందని అన్నారు. మోసగాళ్ళకు మోసగాడు చిత్రం తో ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సినిమా గొప్పదనాన్ని ప్రపంచానికి చాటారని మంత్రి శ్రీనివాసరావు అన్నారు. ముందుగా శివం శరణాలయం నిత్య అన్నదానం ద్వారా ఒంగోలు నగరంలో వందలాది మందికి సూపర్ స్టార్ కృష్ణ అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మారెళ్ళ సుబ్బారావు, కొఠారి రాము, శివం ఫౌండేషన్ ఛైర్మన్ గొల్లపూడి శ్రీహరి, ఉలిచి బాబురావు,పాలేటి కోటేశ్వరరావు, మల్లవరపు శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు కావేటి వెంకటేశ్వర్లు, షేక్ అహ్మద్, కె రాము. పి శ్రీనివాసరావు, మల్లెల శ్రీనివాస రావు పాల్గొన్నారు.

**సూపర్ స్టార్ కృష్ణ చిత్ర పటానికి నివాళులు**

పద్మభూషణ్, నటశేఖర సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి కార్యక్రమం శనివారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సూపర్ స్టార్ కృష్ణ కళా పరిషత్ అధ్యక్షులు జాలాది మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తొలుత కృష్ణ చిత్రపటానికి పలువురు పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుర్రా ప్రసాద్ బాబు, షేక్ మహబూబ్ బాషా, జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, ప్రముఖ చిత్రకారుడు తిమ్మిరి రవీంద్ర, తిమ్మిరి శిరీష, పెరిక ఇమ్మానుయేలు, కత్తుల వెంకట ఆనందబాబు, డివి సుబ్బారావు మెత్తాల్ల అభిషేక్, కె.సంపూర్ణ డి. సందీప్, పి. పేరయ్య పి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం

### కొమరోలు పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులు తనిఖీ చేసిన గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య.



**కొమరోలు పెన్ పవర్ మే 31**

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని గిద్దలూరు రూరల్ సిఐ జె రామకోటయ్య పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల సాధారణ తనిఖీలలో భాగంగా శనివారం సిఐ రామ కోటయ్య కొమరోలు పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఆ సందర్భంగా కేసుల నమోదు, వాటి పురోగతి, రౌడీషీటర్ల వివరాలు ,గ్రామాలలో శాంతి భద్రతల వివరాలు, రోడ్డు ప్రమాదాలపై కేసుల నమోదు, అసాంఘిక కార్యకలాపాలు, తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి ఎస్సై జే నాగరాజుకు సూచనలు సలహాలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ,సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరా సహకారంతో నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆయన సూచించారు .ప్రధాన ఆర్ అండ్ బి రోడ్ల పై తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సూచిక, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆటోవాలాలకు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ద్విచక్ర వాహదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా ,అలాగే కార్లు ,జీపులు తదితర వాటిని నడిపే డ్రైవర్లు, డ్రైవర్ పక్కన కూర్చున్న ప్రయాణికులు సీటు బెల్టులు ధరించే విధంగా వారిని హెచ్చరిస్తూ సూచన సలహాలు ఇవ్వాలన్నారు. పోలీసు వారి మరియు రోడ్డు నిబంధనలను అతిక్రమించే వారికి జరిమానాలు విధించాలని కోరారు. ముఖ్యంగా కొమరోలు పట్టణంలోని ప్రధాన రోడ్డు అంచుల్లో చిరు వ్యాపారులు తోపుడుబండ్లను పెట్టి వ్యాపారాలు సాగిస్తున్నారని, దీనితో రోడ్డు మార్జిన్లు పూర్తిగా కనిపించకుండా పోవటమే కాకుండా, రోడ్డు ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అందువల్ల రోడ్డు మార్జిన్లు స్పష్టంగా కనిపించే విధంగా వైట్ పెయింట్ తో మార్కింగ్ చేయించాలని, చిరు వ్యాపారులు వైట్ పెయింట్ మార్కింగ్ లోపలే ఉండే విధంగా వారిని ఆదేశించారని సిఐ కోరారు. అందుకోసం ఎంపీడీవో ,తాసిల్దార్, విఆర్ఓ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి తో సమావేశం నిర్వహించి వారి సహకారం కూడా తీసుకోవాలని కోరారు .వైట్ పెయింట్ మార్కింగ్ వేసే కార్యక్రమానికి తాను కూడా హాజరవుతానని సిఐ రామకోటయ్య తెలిపారు. కొమరోలు పట్టణంలోని ప్రధాన రోడ్డు కూడలిలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతిరోజు ఇద్దరు చొప్పున హోంగార్డులను నియమించాలని ఎస్సై నాగరాజును ఆదేశించారు. తాటిచెర్ల మోటు సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఇద్దరు చిన్నారులు కోరుకుంటున్నారని ఎస్ఐ నాగరాజు సిఐ రామకోటయ్యకు వివరించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని సిఐ కోరారు. ఇటీవల వారం రోజుల వ్యవధిలో రెండు రోడ్డు ప్రమాదాలు జరగటం బాధాకరం, విచారకరమని, అందువల్ల డ్రైవర్లు పరిమిత వేగంతో వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించడం వలన ప్రాణాలు కాపాడుకోవచ్చని సీఐ తెలిపారు. ఇటీవల జరిగిన రెండు రోడ్డు ప్రమాదాలు కూడా డ్రైవర్, ద్విచక్ర వాహనదారుల నిర్లక్ష్యం వలెనే జరిగాయని అన్నారు. గ్రామాలలో పేకాట కోడిపందాలు తదితర జూదాలు, నాటు సారా తయారీ విక్రయం తదితర అంశాలతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి వివరాలను, మహిళలు బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే ఆగతాయిల వివరాలను, మైనర్ బాలికల వివాహాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలని సిఐ రామకోటయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆ కార్యక్రమంలో కొమరోలు ఎస్సై జి నాగరాజు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరి ఉచిత వైద్య సేవ

### – 214 మందికి కళ్ళజోళ్ళు ఉచిత మందులు పంపిణీ







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 31**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో ప్రతి నెల నిరంతరం పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల చెరుకూరులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న 214 మందికి శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. నోవా గ్రూప్స్, గ్రీన్స్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అందజేశారు. అలాగే ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పెద్ద కాకాని శంకర్ కంటి ఆసుపత్రికి వైద్యులు పాల్గొన్నారు.


# పొదిలి ఎంపీడీవో సేవలు భేష్!


**పొదిలి, పెన్ పవర్, మే 31**

పొదిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసిన ఈదర విజయలక్ష్మి సేవలు ఎంతో ప్రశంసనీయమని పలువురు కొనియాడారు శనివారం నాడు ఆమె పదవి విరమణ చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మి ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంపీడీవో విజయలక్ష్మి చేసిన సేవలను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మండల స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సహ ఉద్యోగికి సమాచారశాఖ ఘన వీడ్కోలు





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 31**

సమాచార శాఖలో సుమారు 38 ఏళ్లపాటు టైపిస్టుగా విధులు నిర్వహించి శనివారం ఉద్యోగ విరమణ చేసిన ఓ.ఇందిరా కుమారికి సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు ఘన వీడ్కోలు పలికారు. మార్కాపురం డివిజన్ కార్యాలయంతో పాటు ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో ఆమె విధులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాలను ఉద్యోగులు, సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.పి.ఆర్.ఓ. వేణుగోపాల్, డి.పి.ఆర్.ఓ. రమేష్, డివిజనల్ పి.ఆర్.ఓ. దుర్గాప్రసాద్, రిటైర్డ్ డి.ఈ.ఐ.ఈ. రమణమూర్తి, రిటైర్డ్ డి.పి.ఆర్.ఓ. నారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమరోలు మండలంలో 95% సామాజిక పెన్షన్లు పంపిణీ.

### వివరాలు వెల్లడించిన కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.





**కొమరోలు పెన్ పవర్ మే 31**

కొమరోలు మండలంలో శనివారం నిర్వహించిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో 95 శాతం లక్ష్యాన్ని సాధించామని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాని వలి తెలిపారు. కొమరోలు మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో జూన్ మాసానికి సంబంధించి 5,479 మంది ,వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, మంచాన్ని పరిమితమై ఉన్న దీర్ఘ కాలిక రోగులైన పెన్షన్ దారులకు సామాజిక పెన్షన్లను పంపిణీ చేయవలసి ఉండగా, వారి కొరకు రాష్ట్ర ప్రభుత్వం 2,48,69,000 రూపాయలను విడుదల చేసిందని ఆయన తెలిపారు. సదరు మొత్తాన్ని గ్రామ సచివాలయాల సిబ్బంది శుక్రవారం సాయంత్రానికి బ్యాంకుల నుంచి డ్రా చేసుకొని భద్రపరుచుకున్నారని ఆయన చెప్పారు. శనివారం ఉదయం ఏడు గంటల నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిన గ్రామ సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేశారని ఆయన తెలిపారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమం సందర్భంగా తాను దద్దవాడ గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి పర్యవేక్షించానని ఎంపీడీవో తెలిపారు. శనివారం చేపట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా నిరాటంకంగా సాగిందని, శనివారం సాయంత్రానికి 95 శాతం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పూర్తి అయిందని ఆయన తెలిపారు. గ్రామాలలో అందుబాటులో లేనివారికి సోమవారం పెన్షన్లు పంపిణీ చేసి నూరు శాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో తెలిపారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా సజావుగా నిర్వహించిన గ్రామ సచివాలయాల సిబ్బందిని ఎంపీడీవో మస్తాన్వలి అభినందించారు .కాగా తాటిచెర్ల పంచాయతీలోని హసనాపురం, ముత్తరాసుపల్లి గ్రామాలలో గ్రామ సచివాలయాల సిబ్బంది నిర్వహించిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ప్రారంభించి పర్యవేక్షించారు. ఆ సందర్భంగా ఆయన రాష్ట్ర కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి లబ్ధిదారులకు వివరించారు.

## పొదిలిలో చురుగ్గా జరిగిన పెన్షన్ల పంపిణీ



**పొదిలి, పెన్ పవర్, మే 31**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ శనివారం నాడు పొదిలిలో చురుగ్గా జరిగింది సచివాలయాల కు చెందిన సిబ్బంది తెల్లవారుజామునే పెన్షన్ దార్ల ఇళ్ల వద్దకు వెళ్లి, వారికి పెన్షన్ నగదును అందజేశారు జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పెన్షన్ దారులకు పెన్షన్లను పంపిణీ చేయాలని నిర్ణయించింది కాగా పొదిలిలో జరిగిన పెన్షన్ల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కూడా పాల్గొని సహకరించారు తమ ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్ల సొమ్ము అందజేసిన సచివాలయాల సిబ్బందికి, తెలుగుదేశం నాయకులకు రాష్ట్ర ప్రభుత్వానికి పెన్షన్ దారులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవి విరమణ పొందిన మల్లికార్జున్ రాజుని సన్మానించిన గ్రామస్తులు ఉపాధ్యాయులు

### సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ జె. ప్రసాద్ రావు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 31**

ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి పసిపిల్లలకు 38 సంవత్సరాలుగా విద్యాబుద్ధులు నేర్పిన అత్యంత సహృదయత గల ఉపాధ్యాయులలో మల్లికార్జున రాజు మొదటి వరుసలో ఉంటారని సిఎస్పురం ఎంఈఓ జె ప్రసాద రావు కొనియాడారు. రెడ్డి గారి పల్లి పాఠశాలలో ఈరోజు పదవీ విరమణ చేసిన జీ మల్లికార్జున రాజుకి గ్రామస్తులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎస్పురం ఎంఈఓ జె ప్రసాద రావు పాల్గొన్నారు . గ్రామ పెద్ద అంబాల చిన్న వెంకట రెడ్డి మాట్లాడుతూ మొదటి నుండి రాజుగారు పిల్లల పట్ల దయార్ధ హృదయులని, పాఠశాలను దేవాలయంగా భావించే వారని వారి సేవలు కొనియాడారు. ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారు ముప్పై ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహించారని , విద్యార్థులకు బోధన చేశారని, ఏపీటీఎఫ్ సంఘంలో కీలకంగా పనిచేశారని తెలిపారు . ఈ సందర్భంగా గ్రామస్తులు ఉపాధ్యాయులు ఆయన ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు అంబాల చంద్ర శేఖర్, మాజీ సర్పంచ్ జి శ్రీనివాసులు రాజు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, నాగార్జున, నారాయణ, పెద్ద సిద్దయ్య, నాగయ్య మరియు ఉపాధ్యాయులు వెంకట సుజాత తోట శ్రీనివాసులు, జె ఎస్ ఆనంద్ బాబు, పటాన్ నాయబ్ రసూల్, బి శివప్రసాదచారి, పి మాలకొండయ్య, సిహెచ్ సునీతా దేవి, ఎలికా శ్రీనివాసులు, రంగ నాయకులు, యోగి రాములు, ఖాజా హుస్సేన్, ఖాజా రహంతుల్లా, మస్తాన్ వలి, చెన్నయ్య , జి పుల్లయ్య, కె రామ సుబ్బారావు, కె రవీంద్ర నాథ్, ముప్పాళ్ళ ప్రసాద్, మల్లికార్జున, పెంచల నరసయ్య, సి ఆర్ పి శివ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగా శిక్షణ ఇచ్చిన యోగా మాస్టర్స్ జయరామయ్య సుబ్బారావులకు ఘన సన్మానం

### యోగ ఆంధ్ర ప్రోగ్రాం కార్యక్రమాలను విజయవంతం చేసిన యోగా మాస్టర్లకు పాల్గొన్న అధికారులు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపిన ఎంపీడీవో మస్తాన్ వలి.





**కొమరోలు పెన్ పవర్ మే 31**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహించిన యోగ ఆంధ్ర పోగ్రామ్ శిక్షణ కార్యక్రమాలు శనివారంతో విజయవంతంగా ముగిశాయి. జిల్లా కలెక్టర్ తమీం అన్సరియా ఆదేశాల మేరకు కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు యోగ ఆంధ్ర ప్రోగ్రాం శిక్షణ కార్యక్రమాలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలీ ఆధ్వర్యంలో జరిగాయి .మొదటి రోజున యోగా శిక్షణ కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీడీవో అధ్యక్షత వహించగా,మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య, తాటిచెర్ల ఎంపిటిసి సభ్యులు కామూరి శ్రీనివాసరెడ్డి ముఖ్యంగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి యోగా మాస్టర్లు జయరామయ్య ,పొట్టి సుబ్బారావు యోగ పై అవగాహన కల్పించి ,వారితో యోగాసనాలు వేయించి శిక్షణ ఇచ్చారు. ఐదు రోజులు పాటు నిరాటంకంగా సాగిన శిక్షణ కార్యక్రమాలలో మండలంలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది తోపాటు అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు, పొదుపు సంఘాల మహిళలు, ఆశా కార్యకర్తలు ,ఉపాధి హామీ పథకం సిబ్బంది ,సాధారణ ప్రజలు సైతం హాజరై శిక్షణ పొందారు. కాగా శనివారంతో యోగా శిక్షణ కార్యక్రమాలు దిగ్విజయంగా ముశాయి .శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఐదు రోజులపాటు ఉదయం 7 గంటల నుంచి ఎనిమిది గంటల వరకు శిక్షణ తరగతులలో పాల్గొన్న అధికారులు ,సిబ్బందికి యోగ పై అవగాహన కల్పించి యోగాసనాలు వేయించి సంతృప్తి పరిచిన యోగా మాస్టర్లు జయరామయ్య పొట్టి సుబ్బారావు లను ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి శాలువా పూల మారాలతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ముగింపు రోజు జరిగిన యోగా శిక్షణ కార్యక్రమాలకు ఎంపీడీవో మస్తాన్వలి ,డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య ,ఏపీఎం రఘునాథ బాబు ,ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి , అన్ని గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది, వెలుగు కార్యాలయం సిబ్బంది ,పలువు ఉపాధ్యాయులు ,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ,అంగన్వాడీ కార్యకర్తలు ,ఆయాలు తో పాటు సాధన ప్రజలకు సంఖ్యలో హాజరయ్యారు. ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులకు హాజరై యోగ పై శిక్షణ పొంది శిక్షణా తరగతులు విజయవంతం చేసిన అధికారులు సిబ్బందికి ఎంపీడీవో ధన్యవాదాలు తెలుపుతూ శిక్షణ తరగతుల సందర్భంగా నేర్చుకున్న యోగాసనాలను ప్రతినిత్యం వేస్తూ మానసిక వత్తుడులకు దూరంగా సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. యోగా శిక్షణ తరగతులలో శిక్షణ పొందిన అధికారులు, సిబ్బంది తో పాటు పలువురు యోగా మాస్టర్లు జయరామయ్య పొట్టి సుబ్బారావులకు ధన్యవాదాలు తెలిపారు.

## తిరుమలనాథస్వామి దేవస్థానమునకు గరుడ వాహనం బహుకరణ

### స్వామివారి సేవకుడు రామమూర్తికి అందజేసిన ఆవుల షణ్ముఖ కుటుంబ సభ్యులు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 31**

చంద్రశేఖరపురం మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల తిరుమల కొండ లో వెలసిన పుణ్యక్షేత్రం తిరుమలనాధస్వామి దేవస్థానమునకు ఆవుల సీతారామయ్య జ్ఞాపకార్థం ఒంగోలు వాస్తవులు ఆవుల చంద్రశేఖర్ ధర్మపతిని ఆవుల శిరీష కుమారుడు ఆవుల షణ్ముఖ గరుడ వాహనమును బహుకరించారు ఈ సందర్భంగా స్వామివారి సేవకుడు రామ్మూర్తి కి గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు షణ్ముఖను అభినందించారు. ఈ కార్యక్రమంలో గంటా శ్రీనివాస్ రెడ్డి, తిరుమల కొండారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వంశీకృష్ణ, అఖిల శ్రీ, స్వరాజ్యం, ముత్యాల యేశ్విత, గంటా రామచెన్నమ్మ, పాలుగుళ్ల నాగిరెడ్డి, ఓబులమ్మ, రుప్పినమ్మ, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆవుల వెంకటనారాయణ, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

### సమాజానికి విద్యార్థులే దిక్సూచి

### సబ్ జైలు పర్యవేక్షకులు లింగారెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మే 31**

గిద్దలూరు లోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులను శనివారం నాడు గిద్దలూరు సబ్ జైలు పర్యవేక్షకులు యు. లింగారెడ్డి సందర్శించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ బాల్య దశ నుంచే మంచి నడవడిక అలవర్చుకోవడం ద్వారా మెరుగైన జీవితాన్ని కొనసాగించేయాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడంతోపాటు సమాజానికి ఏదైనా మంచి చేయాలనే బలమైన ఆలోచనలతో విద్యార్థులు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్. ప్రసన్న కుమారి విశ్రాంత ఉపాధ్యాయులు బి.రామిరెడ్డి యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ వ్యవ స్థాపకులు యస్ డి ఫరూఖ్ ఐటీ ఉద్యోగి రత్న శిక్షకులు ఏ.నిత్య సాయి. ఎస్ సాయి కుమార్ పవన్ తదితరులు పాల్గొన్నారు.





# నేటి నుండే చౌక ధరల దుకాణాల వద్దనే నిత్యావసర వస్తువుల పంపిణీ

### తహశీల్దార్ ఆంజనేయ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మే 31**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు, ఆదివారం నుండి రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు చౌక ధరల దుకాణాల వద్దనే పంపిణీ చేయబడతాయని గిద్దలూరు తహశీల్దార్ ఎమ్ అంజనేయరెడ్డి తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు పంపిణీ జరుగుతుందని. ఉదయం: 8:00 గంటల నుండి 12:00 గంటల వరకు సాయంత్రం: 4:00 గంటల నుండి 8:00 గంటల వరకు సరుకుల పంపిణీ చేస్తారన్నారు వికలాంగులకు మరియు 65 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు నిత్యావసర సరుకులు ఇంటి వద్దకే వచ్చి అందించబడతాయని తెలిపారు. బయోమెట్రిక్ యంత్రం వద్ద వేలిముద్రలు పడకపోతే, సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి/వార్డు రెవెన్యూ సెక్రటరీ యొక్క అథెంటికేషన్‌తో నిత్యావసర సరుకులు ఇవ్వబడతాయనిపేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కోవిడ్-19 పరిస్థితుల దృష్ట్యా, చౌక ధరల దుకాణ డీలర్లు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. డీలర్లు మాస్క్ ధరించాలన్నారు. కార్డుదారులు గుంపులుగా ఉండకుండా దూరం పాటించాలన్నారు. కార్డుదారులు కూడా తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించారు. బియ్యం కార్డుదారులకు ఉచితంగా ఇవ్వబడుతుందని. మిగతా సరుకులు ప్రభుత్వ ధరలకే పంపిణీ చేయబడతాయని కార్డు లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## రైతులకు పత్తి పంటపై అవగాహన వ్యవసాయ అధికారి జవహర్లాల్ నాయక్





**పెద్దదోర్నాల పెన్ పవర్ మే 31**

మండలం లోని చిన్నదోర్నాల గ్రామం లో వేసవిలో సాగు చేసిన పత్తి పంటనుమండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి పంట లో మెగ్నీసియం లో పం ఉన్నట్లు గమనించడం జరిగింది. ఈ లోప నివారణకు మెగ్నీసియం సల్ఫేట్ 10 గ్రాములు 1 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. రాజేంద్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రజ్జాబ్ బాషా



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 31**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో జూన్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్ తో కలిసి తెలుగు దేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిది షేక్ రజ్జబ్ బాషా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ ,గ్రామా ఉపాధ్యక్షులు షేక్ రుసుం ఖాజావలీ ,టీడీపీ కార్యకర్తలు ,పింఛన్ దారులు మరియు సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఖాదర్ బాషా, మాధవ,ఖజావలి.



**పామూరు, పెన్ పవర్, మే31**

మండల ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి ని రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు గా వైసీపీ అధిష్టానం నియమించిన సందర్భంగా మాజీ జెసియస్ మండల కన్వీనర్ ఖాదర్ బాషా, ఖజావలి, మన్నెం మాధవ లు గంగసాని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువ, పూలదండ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖాదర్ బాషా మాట్లాడుతూ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి ల నాయకత్వంలో వైసీపీ కి పునర్ వైభవం రావడం ఖాయమని ఖాదర్ బాషా అన్నారు.

# ఘనముగా పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

## గోరంటపల్లిలో శ్రీరామనవమి వేడుకలు

## వేడుకలలో పాల్గొన్న బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మే 31**

చంద్రశేఖరపురం మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామంలో నూతనముగా నిర్మించిన పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలకు గ్రామస్తులు చేపట్టారు ఈరోజు ఉదయం 6 గంటలకు గర్త పూజ, ప్రతిష్ట హోమములు, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, బలి హారణం, గో దర్శనం, బింబదర్శనం, జ్వాలాదర్శనం, శిఖరదర్శనం, శిఖర కలశ కుంభాభిషేకం, పూర్ణహుతి ప్రతిష్ట కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించు కొని పూజలు నిర్వహించారు అమ్మవారి



తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారి పట్టు వస్త్రాలతో సత్కరించారు అనంతరం గోరంటపల్లి గ్రామంలో వెలసిన శ్రీరామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించుచున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామివారి



పట్టు వస్త్రాలతో సత్కరించారు పూజా కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్చార్జి యన్. సి.మాలకొండయ్య, అట్లూరి రామకృష్ణంరాజు, తీకెనం బాబురావు, యూనిట్ ఇన్చార్జి కోనంగి వెంకటకొండయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు తోట శ్రీరాములు, కోటగిరి శ్రీనివాసులు, ప్రసాదు, తోట రమణయ్య ఆయా గ్రామస్తులు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్యకు మాతృవియోగం

### సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించిన కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి కార్యాలయ సిబ్బంది.



**కొమరోలు పెన్ పవర్ మే 31**

కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న వై వెంకటయ్య మాతృమూర్తి జయవరపు రాములమ్మ (78) బేస్తవారిపేట మదన పుల్లల చెరువు గ్రామంలో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాములమ్మ శుక్రవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. దీనితో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య కుటుంబంలో విషాదం నెలకొన్నది. డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య కు మాతృవియోగం జరిగిందనే సమాచారం తెలుసుకున్న కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి ,మండల సర్వేయర్ పఠాన్ సిలార్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్లు పెద్దదేవ నాయక్ , రంగనాయకులు, శ్రీవిద్య, కంప్యూటర్ ఆపరేటర్ ఉషారాణి, ఎలక్షన్ డేటా ఆపరేటర్ రాజ్యలక్ష్మి,,కార్యాలయ సభార్డినేటర్లు ,వీఆర్వోలు పాండు, హనీషా, రమణారావు, పివి రమణ, ఇండ్ల నారాయణ ,రాజేశ్వరి ,సిద్దయ్య, వెంకటేశ్వర్లు,,రంగనాయకులు, ఇక్బాల్ ,రంగనాథ్, నాయబ్ రసూల్ ,అంకయ్య ,వీఆర్ఏలు రాజేశ్వరి ,హబీబా ,మరియ జ్యోతి, పోలమ్మ ,అంకయ్య తోపాటు పలువురు వీఆర్ఏలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం బేస్తవారిపేట మండలం మదన పుల్లలచెరువు గ్రామానికి వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ వై వెంకటయ్య మాతృమూర్తి రాములమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. ఆ సందర్భంగా తాసిల్దార్ భాగ్యలక్ష్మి మృతురాలు రాములమ్మ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్యకు, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించి, డిప్యూటీ తహసిల్దార్ వెంకటయ్యను, కుటుంబ సభ్యులను ఓదార్చారు .అనంతరం నిర్వహించిన రాములమ్మ అంతిమయాత్రలో తాసిల్దార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది, వెంకటయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ,గ్రామస్తులు పాల్గొని రాములమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు. తమ తల్లి స్వర్గస్తులైన సమాచారం అందుకొని తమ ఇంటికి వచ్చి, తమ తల్లికి నివాళులర్పించి ,తమకు సానుభూతి ప్రకటించి, తమ తల్లి అంతిమయాత్రలో పాల్గొన్న తాసిల్దార్ భాగ్యలక్ష్మి కి, మండల రెవెన్యూ సిబ్బందికి, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరంగం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో లాప్రోస్కోపీ ఆపరేషన్ థియేటర్ ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్









**పెద్దదోర్నాల పెన్ పవర్ మే 31**

మండలం కేంద్రంలోని కర్నూల్ రోడ్ గల శ్రీరంగ మల్టీస్పెషల్టి ఆసుపత్రి ఒకటవ భవనంలో అత్యధిక పరికరాల తోటి దోర్నాల మండలం పరిసర ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా లాప్రోస్కోపి ఆపరేషన్ థియేటర్ ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు....! ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కాశి రావు ఆసుపత్రి అందించనున్న వైద్య సేవలు గురించి మంత్రికి వివరించారు...!.

ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసులు , జిల్లా పీ ఎం హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ సూరిబాబు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...!

## ఎస్పిని కలిసిన టిడిపి నాయకుడు అంజి




**కందుకూరు పెన్ పవర్ మే 31**

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ను కందుకూరు నియోజకవర్గ మాజీ తెలుగు యువత అధ్యక్షుడు యువ నాయకుడు తానికొండ ఆంజనేయులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## 15 సంవత్సరాలు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలి

### - మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 31**

మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో 15 సంవత్సరాలు పైబడి విధులు నిర్వహిస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలని ఒంగోలు నగరపాలక సంస్థ మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టెక్నికల్, నాన్ టెక్నికల్ కార్మికులకు వారి నెలవారి వేతనాన్ని 29,500.. 24,500 గా ఇవ్వాలని కోరారు. 55 ఆదివారాలు, 17 రాష్ట్ర, దేశ, జాతీయ రాష్ట్ర పండుగల 72 రోజులను సెలవులుగానైన ప్రకటించాలని లేదా వేతన దినాలుగా అయిన ప్రకటించాలని కోరారు. విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు 10 లక్షల నష్టపరిహారాన్ని.. అలాగే అంగవైకల్యం కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు నష్టపరిహాన్ని ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ ప్రాతిపదికన జీతాలు చెల్లించాలని, హెచ్ఆర్ఏ పాలసీ అమలు చేయాలని కోరారు. కార్మికులందరికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులకు అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి. నాగమల్లేశ్వరరావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే. రాఘవేంద్రరావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు బి. శ్రీనివాసరావు, అంబటి విజయ్, పి. సురేష్, కె. మోహన్ రావు, డి రవికాంత్, టి. ప్రణీత్, ఎస్. శ్రీకాంత్, ఏ అజయ్ బాబు, పి మోజేష్, వై.కె. శ్రీనివాసరావు, ఎన్. బ్రహ్మానంద రెడ్డి, టీ.తులసీరామ్, ఎం. సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీమంత్రి శిద్దా రాఘవ రావు

# దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

### - గోల్డెన్ గ్రానైట్.. జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు











**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 31**

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి బాబు, కాట్రగడ్డ రమణయ్య; ఆధ్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శిద్దా రాఘవ రావు; దంపతులను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం శిద్దా రాఘవ రావు దంపతులు క్షేత్రంలో కొలువైయున్న సర్వదేవతలకు విశేష పూజలు నిర్వహించారు. గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఎ.గిరి బాబు, కాట్రగడ్డ; రమణయ్య ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా; దంపతులు కట్ చేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ తామర పూలదండను ధరించారు. జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు; వివాహ వార్షికోత్సవ వేడుకలు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు జ్యోతి గ్రానైట్ సిబ్బంది ఆధ్వర్యంలో చీమకుర్తి హరిహర క్షేత్రంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి గ్రానైట్ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా; దంపతులు, శిద్దా సుధీర్ కట్ చేశారు. అనంతరం జ్యోతి గ్రానైట్ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ గజమాల శిద్దా దంపతులకు అందించారు. సేవా కార్యక్రమాలతో స్ఫూర్తి ని చాటుకున్న మాజీ మంత్రి వివాహ వార్షికోత్సవ వేడుకలు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు లక్ష్మి పద్మావతి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా చీమకుర్తి హరిహర క్షేత్రంలో ఎ. గిరిబాబు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారు. చీమకుర్తి మండలంలోని పాటిమీద పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు;నోటు పుస్తకాలు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళలకు మందులు కొనుగోలు నిమిత్తం నగదు సాయాన్ని అందజేశారు, నిరుపేద మహిళలకు గృహ నిర్మాణ కోసం సిమెంట్ బస్తాలు అందజేశారు. అనంతరం వృద్ధ బ్రాహ్మణ దంపతులను గౌరవిస్తూ వారికి నూతన వస్త్రాలు అందజేసి సత్కార్యం నిర్వహించారు. వివాహ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో శిద్దా పాండురంగరావు,శిద్దా హనుమంతరావు, సూర్యప్రకాష్ రావు, ఒంగోలు చీమకుర్తి దర్శి పొదిలి మార్కాపురానికి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు వ్యాపార వాణిజ్య వేత్తలు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కాట్రగడ్డ రమణయ్య, జనని ఎక్స్పోర్ట్స్ సత్యనారాయణ,వర్ధిని గ్రానైట్ యజమాని రవి, పి. ఎస్. ఎన్. మూర్తి, మండవ ప్రసాద్, ఎర్రగుంట చంద్రశేఖర్, మండవ శ్రీను, గోపి,ఆళ్ళ రవి,మందలపు వెంకట్రావు, కందిమల్ల గంగాధర రావు, కౌతారపు రాఘవ, శాసనాలా వీర బ్రహ్మం, నూనె సుబ్రహ్మణ్యం, బొమ్మిశెట్టి కిరణ్, మండవ శ్రీనివాసరావు, మన్నం ప్రసాద్, మలినేని వెంకటేశ్వర్లు, గోగినేని శ్రీనివాసరావు,నూకల సుబ్రహ్మణ్యం,చలువాది బదిరి నారాయణ, గ్రానైట్ వ్యాపార వేత్త రవి చంద్రన్, చందోలు మణికంఠ, ఆర్యవైశ్య మహిళా నాయకురాలు కొణిజేటి సువర్ణ, ఏ,అరుణ, పల్లపోతు పద్మా, సుభాషిణి, ఎమ్.వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు,అభిమానులు పాల్గొన్నారు.

### ఉద్యోగ విరమణ చేసిన దాసరి గురు స్వామి,


# నెలకుర్తి నారాయణకు ఘన సన్మానం

**అల్లినగరం జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన దాసరి గురు స్వామి, స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన ఎన్ వి నారాయణ.**






**కొమరోలు పెన్ పవర్ మే 31**



కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న దాసరి గురుస్వామి, అదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నెలకుర్తి వెంకట నారాయణ లకు వారి పదవి విరమణ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూర్వ విద్యార్థులు శనివారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ,స్కూల్ అసిస్టెంట్ ఎన్ వి నారాయణ ఈ నెల 31వ తేదీ ఉద్యోగ విరమణ చేశారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, స్కూల్ అసిస్టెంట్ నెలకుర్తి వెంకటనారాయణ లను ఉపాధ్యాయులు ,గ్రామస్తులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు శాలువాలు పూలమాలలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు ఆ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, దాసరి గురుస్వామి ప్రధానోపాధ్యాయులుగా ,ఎన్వి నారాయణ స్కూల్ అసిస్టెంట్ గా విద్యార్థుల అభ్యున్నతికి ,పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలను ప్రశంసిస్తూ కొనియాడారు. ఆ సందర్భంగా దాసరి గురుస్వామి నారాయణ మాట్లాడుతూ, పాఠశాల నిర్వహణకు ,అభివృద్ధికి తమకు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ,విద్యార్థుల తల్లిదండ్రులు, అందించిన సహకారం మరువరానిదని పేర్కొన్నారు. .తమ ఉద్యోగ విరమణ సందర్భాన్ని పురస్కరించుకొని తమను సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయులకు, గ్రామ పెద్దలకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు దాసరి గురుస్వామి, నెలకుర్తి వెంకట నారాయణ ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సుజాత , చంద్రమోహన్ ,శివరాం గురువయ్య, ప్రకాష్ రావు ,బోధ నేతర సిబ్బంది వీరారెడ్డి , పకీరయ్య, గ్రామ పెద్దలు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు పొందిన దాసరి గురుస్వామి, నారాయణ లకు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోటి కిరణ్ కుమార్ ,ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్, మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి సామ్యూల్ జాన్ తో పాటు జిల్లాలోని పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు గురుస్వామికి వాట్సఅప్ గ్రూపుల ద్వారా, ఫోన్ ద్వారా పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మానవత్వాన్ని చాటుకున్న పాములపాటి మాధవప్రసాద్

**చంద్రశేఖరపురం,పెన్ పవర్ మే 31**

విజయవాడ పట్టణంలోని బెంజ్ సర్కిల్ ప్రాంతంలో సుమారు 75 సంవత్సరాల గుర్తు తెలియని వృద్ధుడు తప్పిపోయారు. ఆ ప్రాంతంలో సెక్యూరిటీ గా విధులు నిర్వహిస్తున్న మీసాల కుమార్ ప్రశ్నించగా పామూరు సమీపములో గల రామాపురం అని వివరాలు తెలియజేయగా వెంటనే శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ కు ఫోన్ ద్వారా తెలియపరచగా వెంటనే స్పందించి హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకొని వారి వివరాలను సేకరించి వారి బంధువులకు అప్పజెప్పి తన మానవత్వాన్ని చాటుకున్న గొప్ప మానవతావాది అని ఆ కుటుంబ సభ్యులు పాములపాటి మాధవ్ ప్రసాద్ గారిని ప్రశంసించారు ఈ సందర్భంగా మాధవ ప్రసాద్ మాట్లాడుతూ నాకున్న పరిచయాలు కొద్దీ నాకు తెలిసిన సెక్యూరిటీ ఇన్చార్జి మీసాల కుమార్ మాది పామూరు ఏరియా అని అతనికి తెలిసి ఉండటం వల్ల మీ ప్రాంతం ఆయన ఎవరో తప్పిపోయారని చెప్పగానే హుటాహుటిన బెంజ్ సర్కిల్ ప్రాంతానికి వెళ్లి వారి వివరాలు కనుక్కున్నాను వయసు మీరిన వారికి సహజంగా కొంత మతిమరుపు మతిభ్రమించడం జరుగుతుంది కాబట్టి అతనిని గుర్తించి వాళ్ళ పేరెంట్స్ ని చేర్చడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది అన్నారు ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఈరోజు ఆయన్ని వారి బంధువులకు అప్పజెప్పడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు

## రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు గా గంగసాని లక్ష్మీ నియామకం

**గంగసాని లక్ష్మీ శుభాకాంక్షలు తెలిపిన దద్దాల**



**పామూరు, పెన్ పవర్, మే31.**

మండల ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి ని రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలుగా వైసీపీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి అభినందించిన కనిగిరి వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి తదితరులు. గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి ల నాయకత్వంలో వైసీపీకి పునర్ వైభవం రావడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ మదన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవ సమీక్ష సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి

**ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహ బాబు**

**పామూరు, పెన్ పవర్, మే31**



పట్టణంలో వేంచేసియున్న శ్రీ మదన వేణుగోపాల స్వామి వారి దేవస్థానములో తేది.05.06.2025 నుండి తేది.13.06.2025 వరకు జరగబోవు బ్రహ్మోత్సవముల ఏర్పాట్ల గురించి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అధ్యక్షతన సోమవారం తేది.02.06.2025 న ఉదయం 11.00 లకు దేవస్థాన ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహ బాబు ఒక ప్రకటన లో తెలిపారు. కావున మండల స్థాయి అధికారులు అందరూ ప్రతి ఒక్కరు ఈ సమావేశములో పాల్గొనాలని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహ బాబు ఒక ప్రకటనలో కోరారు.

## బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన పువ్వాడి, బొల్లా, టిడిపి నేతలు.



**పామూరు, పెన్ పవర్, మే31.**

శ్రీశ్రీశ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవం గోడపత్రికను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవిష్కరించారు శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శ్రీ మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవ గోడ పత్రికను టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో పట్టణములోని అంగరంగ వైభవంగా జరిగే శ్రీ మదన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు 5వ తేదీ నుండి 13 వరకు జరుగుతాయి . వేలాదిగా భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు వార్తలు కావాలని టిడిపి మండల అధ్యక్షుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు హరిబాబు, అడుసుమల్లీ ప్రభాకర్ చౌదరి, పందిటి హరీష్, బొల్లా నరసింహారావు, , ఇర్రి కోటిరెడ్డి,మెంట నరసింహారావు, వాయునేని రాఘవ, నస్సం నాగేంద్ర చారి, సుబ్బారావు, సోమిశెట్టి శ్రీనివాసులు, మన్నెం రమణయ్య, గోల వీరబాబు, బండ్ల నారాయణ, రహమతుల్లా, గుత్తి మహేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 30 పోలీస్ యాక్టు కొనసాగింపు

### - ఒంగోలు డీ.ఎస్పీ

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 31**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో జూన్ 01 నుండి 30 వరకు 30 పోలీస్ యాక్టు అమల్లో ఉంటుందని ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియచేశారు. ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేనిదే నిర్వహించరాదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఒంగోలు డిఎస్పీ తెలియజేశారు.

## కాకర్లపాలెంలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, మే 31**

వలేటివారిపాలెం మండలంలోని కాకర్లపాలెం గ్రామంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పలువురికి పించన్లను పంపిణీ చేశారు. ఒకటవ తారీఖున ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతో లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్ళి పించన్లను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు. గత ప్రభుత్వం పించనును విడతల వారిగా పెంచి చెప్పిన మాటను తప్పిందని.. కూటమి ప్రభుత్వం మాత్రం చెప్పిన మాట ప్రకారం ఒక్కసారే వెయ్యి పెంచి మాట నిలబెట్టుకుందని అన్నారు. జగన్ కు రంగుల పై ఉన్న ప్రేమ వృద్దులపై వితంతువులపై వికలాంగుల పై లేదని విమర్శించారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని చిత్తశుద్ధిగా సమర్ధవంతంగా చేయగల సత్తా ఈ రాష్ట్రంలో ఒక్క చంద్రబాబు మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గ్లోబల్ కోచింగ్ సెంటర్లో విద్యార్థుల విజయభేరి



**పెద్ద దోర్నాల పెన్ పవర్ మే 31**

మండల కేంద్రంలోని గ్లోబల్ కోచింగ్ సెంటర్ లో విద్యార్థులు విజయభేరి మోహించారు ఈ సందర్భంగా ఏపీఆర్జేసీ. ఏపీ ఆర్ ఎస్ పరీక్షలలో సీట్లు సంపాదించిన మా విద్యార్థులు ఏపీ ఆర్ జె సిలో 1. టి. శివ ఇందు (ఎంపీసీ) లో 1599 ర్యాంక్ 2. చరణ్ ఎం ఇ సి1400 ర్యాంక్ ఏపీ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో 5 వ తరగతి విభాగంలో 1 ఎస్.కె .ఫాహీముద్దిన్ 2. ఎస్.కె. ఉమర్ అక్మల్ సీట్లు సంపాదించిన విద్యార్థులు పాల్ సెట్లో 15 మందికి 15 మంది సీట్లు సాధించారని గ్లోబల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎస్.కె. హుస్సేన్ భాష గారు తెలిపారు. అలాగే టీచర్స్ పి. మల్లికార్జున, సిహెచ్. కరుణ. ఆర్. శ్రేయ, ఎం. ఇంద్రాణి, విజయం సాధించిన విద్యర్థులకు అభినందనలు తెలిపారు.

## గోడ పత్రిక ఆవిష్కరణ సిపిఐ నాయకులు మౌలాలి, ప్రభాకర్

**పామూరు, పెన్ పవర్, మే31**

అర్హులైన పేదలందరికీ పట్టణములో రెండు సెంట్లు , గ్రామాలలో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అన్నారు. శనివారం స్థానిక గుజ్జల యాలమందరెడ్డి భవన్ లో మండల కార్యాలయాల వద్ద జూన్ 2వ తేదీ జరుగు ధర్నా గోడ పత్రిక ను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పొతల ప్రభాకర్ సిపిఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు చొప్పున ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి.ఆ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలి.సూపర్ జూన్ రెండవ మండల కార్యాలయాల వద్ద ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



# ప్రజా సంక్షేమం జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలి

### - జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

### - జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో తాగునీటి పథకాలపై విస్తృత చర్చ















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 31**

ప్రజల సంక్షేమము, జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పిలుపునిచ్చారు. శనివారం ఆమె అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక దక్షిణ బైపాస్ రోడ్ సెంటర్ లోని జడ్పీ సమావేశ మందిరంలో జరిగింది. గ్రామీణ నీటి సరఫరా, డోమా, డీఆర్డీఏ, విద్య వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా అందుతున్న సేవలపై ఈ సమావేశంలో చర్చించారు. సమావేశంలో చట్టసభ సభ్యులు, జెడ్పీటీసీ లు, ఎంపీపీలు లు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జడ్పీ సిఇఓ చిరంజీవి, బాపట్ల, నెల్లూరు జిల్లాల డిఆర్ఓ లు గంగాధర్ గౌడ్, ఉదయ భాస్కర్ పాల్గొన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు ఉగ్రనరసింహారెడ్డి, బి.ఎన్. విజయ కుమార్ రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై ఆయా శాఖలకు, సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ

బాలశింకర రావు మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. సాగర్ నీటితో అన్ని నీటి చెరువులను నింపుతున్నట్లు చెప్పారు. తాగు నీటి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6 కోట్లు విడుదల చేసిందన్నారు. గుండ్లకమ్మ, రామతీర్థం, వెలిగండ్ల ప్రాజెక్ట్ ల నుంచి జలజీవన్ పథకం కింద చేపట్టిన పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ పనులను కేంద్ర నోడల్ అధికారులు కూడా గురు, శుక్ర వారాలలో జిల్లాలో పర్యటించి పరిశీలించినట్లు చెప్పారు. డోమా పిడి జోసఫ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరం లో ఇప్పటివరకు 54 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. జిల్లాలో పశువులకు నీటి తొట్టెలు, గోకులం షెడ్డులు, పారం పాండ్స్ సోక్ పిట్స్ నిర్మాణాల పురోగతిని, పూడికతీత పనుల వివరాలను వివరించారు. 'పల్లె పండుగ కార్యక్రమం కింది చేపట్టిన పనులకు బిల్లులు వారం రోజులలో చెల్లిస్తామని చెప్పారు. డీఆర్డీఏ పిడి నారాయణ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరం లో రుణాల మంజూరు లక్ష్యాన్ని, జిల్లాలో 'లఖ్ పతి దీదీ' లుగా మహిళలను తీర్చి దిద్దేందుకు అమలు చేస్తున్న ప్రణాళికను వివరించారు. డిఇఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్కూల్స్ ప్రారంభించగానే "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' కిట్లు అందించేందుకు చర్యలు తీసుకున్నామని, "మన బడి మన భవిష్యత్తు" కార్యక్రమం కింది పాఠశాలలలో అవసరమైన పనులు చేపడతామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ "అన్నదాత సుఖీ భవ" పదకం కింద లబ్దిదారుల ఖాతాలలో జూన్ 3 వ వారంలో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందన్నారు. ఇటీవల వర్షాలకు పంటలు దెబ్బతిన్న ఉద్యాన రైతులకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపాడు.ఎంపి మాట్లాడుతూ రక్షిత మంచి నీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్లు సక్రమంగా పని చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. అవసర మైతే వచ్చే రెండేళ్లలో 100 ఆర్ఓ ప్లాంట్లు వచ్చేలా తాను చూస్తానన్నారు. రక్షిత మంచి నీటిని సరఫరా చేసి పైపు లైన్ల మరమ్మతులు, కొత్త వాటికి ఎంపీ ల్యాడ్స్ నుంచి ఒక కోటి రూపాయలు ఇస్తానన్నారు. ఇప్పటికి సచివాలయాలకు తాను ఇచ్చిన 15 ట్యాంకర్లను స్వాధీనం చేసుకుని వినియోగించుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు సూచించారు. రాష్ట్రలో జలజీవన్ మిషన్ పనులను పూర్తి చేసే గడువును ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 2028 వరకు పెంచినందున ఈ పనులను వేగవంతం చేయాలని చెప్పారు. రైతుల వద్ద పొగాకు నిల్వలు భారీగా ఉన్నందున మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. కొత్త జడ్పీ సమావేశ మందిరం నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు.

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్యకు తోడు సాగర్ నీటిని పంపిణీ చేసే పైపు లైన్లు దెబ్బతిన్నందున కొత్త పైపు లైన్లు వేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులందరికీ ఎన్ టీ ఆర్ భరోసా సామాజిక పెన్షన్ లు అందేలా చూడాలన్నారు. హెచ్ఎం పాడు మండలంలో తక్కువ వర్షపాతం నమోదైనా కరువు మండలంగా ప్రకటించలేదని, కరువు మండలంగా ప్రకటించేందుకు పునఃపరిశీలన చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు చెప్పారు. ఎమ్మెల్యే బి.ఎన్.

విజయ కుమార్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో సిపి డబ్ల్యూఎస్ పథకాల నిర్వహణ పై మరింత దృష్టి పెట్టాలని అధికారులకు చెప్పారు. రామతీర్థం, గుండ్లకమ్మ కాలువలు బాగు చేయించాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. జూన్ నెలాఖరుకు పూర్తి చేయక పోతే నిజమైన లబ్దిదారులకు ప్రయోజనం ఉండదన్నారు.

ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాది హామీ పథకంలో జాబ్ కార్డులు కలిగి, అడిగిన వారందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా పని కల్పించాలని అన్నారు. తన నియోజకవర్గంలో పంటలు నష్టపోయిన ఉద్యాన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ మాట్లాడుతూ తన నియోజకవర్గం లోని గురిజేపల్లిలో గుర్తు తెలియని వ్యక్తులు బొప్పాయి పంటను నష్ట పరిచారని, బాధిత రైతుకు పరిహారం అందేలా చూడాలని అధికారులను కోరారు. నియోజకవర్గ కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి నేరుగా బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను అడిగారు. వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాస ప్యాకేజీ జాబితాలో 320 మంది పేర్లు లేవని, పరిశీలించి వాటిని చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని ఆయన చెప్పారు.

పలువురు జడ్పీటీసీ లు, ఎంపీపీ లు మాట్లాడుతూ స్కూల్స్ లో విద్యా హక్కు చట్టం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని కోరారు. చీమకుర్తి బాలికల హాస్టల్ లో భోజనం నాణ్యత పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో ఫ్లోరైడ్ తాగు నీటి సమస్యను పరిష్కరించాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసిన పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలని, రామతీర్థం ప్రాజెక్ట్ కు వెళ్ళే దారిలో వున్న ముళ్ళ చెట్లను తొలగించాలని, స్మశానాల లోనూ ముళ్ళ చెట్లను తొలగించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మండలాలలో ఆధార్ కేంద్రాల సంఖ్యను పెంచాలని కోరారు.

జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను, సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా హక్కు చట్టం అమలు, అర్హతల పై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాస ప్యాకేజీ జాబితాలో పేర్లు లేని వారి అర్హతను పరిశీలించేందుకు గ్రామసభలు. పెట్టామన్నారు. అర్హులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రస్తుతం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని యోగా సాధన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కరోనా కేసులు పెరుగుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు.జడ్పీ సిఇఓ మాట్లాడుతూ సవరించిన మార్గదర్శకాల మేరకు స్టాండింగ్ కమిటీ, మండల పరిషత్ ఆమోదించే పనుల అంచనాల విలువను రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు, జిల్లా పరిషత్ ఆమోదించే పనుల అండనాల విలువను రూ. 10 లక్షల నుంచి 25 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. కొత్త సమావేశ మందిరం నిర్మాణానికి గతంలో రూపొందించిన రూ.20 కోట్ల అంచనాలను సవరించేందుకు, గత రెండు స్టాండింగ్ కమిటీలలో ఆమోదించిన 350 ప్రతిపాదనలకు కూడా ఈ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు.

# సీతారామస్వామి విగ్రహా ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు -ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి









**కందుకూరు పెన్ పవర్, మే 31:**

వలేటివారిపాలెం మండలంలోని చుండి పంచాయతీలోని కాకర్లపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ స్వామి విగ్రహా ప్రతిష్టా కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా వేద పండితులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు వేద ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇంటూరి నాగేశ్వరరావు కి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై డప్పు వాయిద్యాలతో, బాణాసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహాం, నల్లబోతుల కొండలరావు, హరికృష్ణ, లక్ష్మీ, బ్రహ్మయ్య, రమణయ్య ఇతర నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# వావ్.. పోలవరం భామ

### మిస్ అమెరికా కిరీట ధారి నాగ చంద్రిక రాణి సూపర్.. గూడూరు సలాం.. సలాం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 31:**
కృష్ణా జిల్లా గూడూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన యువతి అమెరికాలో తన ప్రతిభతో మన్ననలు అందుకుంటోంది. పోలవరానికి చెందిన జాగాబత్తుల దుర్గాప్రసాద్, శ్రీవల్లి దంపతుల ఏకైక కుమార్తె నాగ చంద్రికా రాణి అమెరికాలోని ఫ్లోరిడాలో ఎంఎస్ చదువుతోంది. ఈనెల 25వ తేదీన డల్లాస్‌లో తెలుగు సంఘాల ఆధ్వర్యంలో మిస్ తెలుగు యూఎస్ఏ పోటీలు నిర్వహించారు. ఈ పోటీ నాగ చంద్రికా రాణి ఎంతో ఆసక్తితో పాల్గొంది. టాలెంటెడ్ కేటగిరీలో అనేక మంది తెలుగు యువతులు పాల్గొనగా, నాగచంద్రికారాణి ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. చంద్రికారాణి ఒకటి నుంచి 10వ తరగతి వరకూ ఉయ్యూరులో, ఇంటర్, ఇంజినీరింగ్ విజయవాడలో పూర్తి చేసింది. 2023 సంవత్సరంలో ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లిందని, ఆగస్టులో పూర్తవుతుందని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా నాగచంద్రికారాణిని కుటుంబసభ్యులతోపాటు బంధువులు, గ్రామస్థులు అభినందించారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 31**
చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షలులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమా ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను ఘన సన్మానంతో పాటుగా నగదు బహుమతిని ఇవ్వడం జరిగింది. జిల్లాలోనే అత్యుత్తమ మార్కులు సాధించిన పుప్పాల బోవనేశ్వరి (589 మార్కులు) ప్రథమ బహుమతి కింద 20వేల రూపాయలు నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. అదే మాదిరిగా రెండవ స్థానం సాధించిన యర్రంశెట్టి జాహ్నవి (582 మార్కులు) 15 వేల రూపాయలు ద్వితీయ బహుమతిగా ఇవ్వడం జరిగింది. అదే మాదిరిగా తృతీయ స్థానం సాధించిన కొండవీటి రేవతి(579 మార్కులు) కి పదివేల రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వడం జరిగింది. రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు అనంత వెంకటేషన్ ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున క్యాష్ ప్రైజ్ ఇవ్వడం జరిగింది. పాఠశాల డ్రిల్ ఉపాధ్యాయులు భాష్యం ఒక్కొక్క విద్యార్థికి 1,116/- రూపాయలు ఇవ్వటం జరిగింది.పుప్పాల ధనుంజయ్ (లండన్ వాసి) తరపున సోదరుడు పుప్పాల వరప్రసాద్ మరియు అవనిగడ్డ వాస్తవ్యులు పి. యుగంధర్, పద్మావతి దంపతులు ఇరువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల్ని అందజేయడం జరిగింది. వీటితో పాటుగా విద్యార్థులకు అవసరమయ్యే నోట్స్ లు ,అట్టలు, స్టేషనరీ సామాగ్రి వగైరా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సిద్ధినేని సౌజన్య మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఉద్దగిరి రాఘవులు పాఠశాల టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతులమీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 31:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బాపట్ల పురపాలక సంఘం లోని 9వవార్డు చిల్లర గొల్లపాలెం నందు జరిగినది. గౌరవ బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మ్యాజిస్ట్రేట్ వారైన .జె. వెంకట మురళి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి. గ్లోరియా, డి.అర్.డి.ఏ.ప్రాజెక్ట్ అధికారి .శ్రీనివాస రావు, మునిసిపల్ కమిషనర్ .జి. రఘునాథ రెడ్డి, బాపట్ల తహసిల్దారు షేక్. సలీమా మరియు ఇతర ఉన్నతాధికారు పాల్గొన్నారు.




# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందండి - మంత్రి కొల్లు రవీంద్ర.!

### మంగినపూడి బీచ్ తీరం వద్ద వెయ్యి మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం.

### కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు.













**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 31:**
ప్రతి రోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను కోరారు. యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మంగినపూడి బీచ్ తీరం వద్ద వెయ్యి మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తదితరులు పాల్గొని యోగా ప్రియులను ఉత్సాహపరిచారు. పచ్చని తివాచీపై యోగ అనే ఆంగ్ల అక్షరాలతో ఏర్పాటు చేసిన అక్షరాకృతులలో కూర్చోబెట్టి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక నుండి అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష, అదేవిధంగా మరో యోగా శిక్షకులు పోతన శాస్త్రి సూచనలు చేస్తూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం మొత్తాన్ని డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాగి జావా, తాగునీరు, స్నాక్స్ అందించారు. కార్యక్రమం అనంతరం మంత్రి మాట్లాడుతూ యోగా విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు కార్యక్రమాలను ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదేవిధంగా కృష్ణాజిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యోగ మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వజ్రాయుధమని, దీనిని మన జీవన శైలిలో భాగం చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చున్నారు. యోగా సాధనతో భావోద్వేగాలు సైతం మన ఆధీనంలో ఉంటాయని, తద్వారా మన ప్రశాంతత వల్ల ఇరుగుపొరుగువారు కూడా సంతోషంగా ఉంటారన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రారంభించడం జరిగిందన్నారు. దీని పర్యవసానంగా, యోగా ప్రాముఖ్యతను గుర్తించి యోగాను సాధన చేసేవారు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ వస్తున్నారన్నారు. భారతదేశ పౌరులుగా యోగాను ప్రతిరోజూ సాధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారన్నారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోందన్నారు. యోగాను ఒక నెల రోజులు పాటు క్రమం తప్పకుండా సాధన చేస్తే, తర్వాత నుంచి అది నిరంతర ప్రక్రియగా మారుతుందని, ఆ లక్ష్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తోందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఎలాంటి ఖర్చు లేకుండా ఇంటి వద్దనే ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా మంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. దీనిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానని తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. యోగా ద్వారా హెల్త్ కోసం చేసే ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన చెబుతూ ప్రజలందరూ యోగాను బరువుగా భావించకుండా 21 రోజులపాటు క్రమం తప్పకుండా సాధనం చేయడం ద్వారా జీవనశైలిలో భాగమైపోతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో శిక్షణ పొందిన యోగా శిక్షకులను ఏర్పాటు చేశామని, ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష చూపిన యోగ సాధన సూచనలకు సంబంధించిన వీడియోను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకొస్తామని, ఆ వీడియోను చూస్తూ సాధన చేయవచ్చున్నారు. అవయవాలు ఉన్నంత వరకు ఆసనాలు వేద్దాం.. ప్రాణం ఉన్నంత వరకు ప్రాణాయామం చేద్దాం.. అని అందరి చేత నినాదం చేయించారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన బందరు ఆర్డిఓ, నగర మున్సిపల్ కమిషనర్, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, ఆయుష్ తదితర శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ యోగ పట్ల మక్కువ పెంచుకోవాలని, దీని అవగాహన కోసమే రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చివరిగా అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష వేదికపై పలు యోగాసనాలు వేసి ప్రజలను అబ్బురపరిచారు. ఇరువురు యోగా శిక్షకులను మంత్రి, జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, బందరు ఆర్డిఓ కే స్వాతి, ఏఎస్పీలు సత్యనారాయణ, వివి నాయుడు, బందరు డిఎస్పి చప్పిడి రాజా, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

### ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం మీ హక్కు..ఎంపీడీవో హేమలతాదేవి.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 31:**
గ్రామంలోని స్థానిక ఎస్టి కాలనీ లో శనివారం కాలనీ ప్రజలకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవం సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఎడ్లపాడు ఎంపీడీవో హేమలతాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన లేక ఎన్నో ప్రభుత్వ పథకాలకు ఈ ప్రజలు దూరమవుతున్నారని, భారత రాజ్యాంగం నందు మీకొరకు పొందుపరచిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని తెలియజేశారు. సమాజంలో జాతి,కుల,లింగ వివక్షను తొలగించడం ముఖ్య లక్ష్యంగా అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని,ఈ అవగాహన కార్యక్రమంను ప్రజలందరూ ఉపయోగించుకొని అవగాహన పెంచుకోవాలి అని ఆమె తెలిపారు. అనంతరం ఉప తహసీల్దార్ అనురాధ మాట్లాడుతూ భారతదేశంలో, పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారు.ఇది 1955 పౌర హక్కుల రక్షణ చట్టం మరియు ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం గురించి అవగాహన పెంచడానికి ఉద్దేశించబడింది అని తెలిపారు. అనంతరం కాలనీవాసులను ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మరియు ఇళ్ల పట్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. మీ అవసరాలను అర్జీ రూపంలో తీసుకొని వచ్చిన ఎడల చట్టపరిధిలో మీకు న్యాయం చేయగలనని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ కోటేశ్వరరావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ముప్పాళ్ళ సుబ్బారావు, పోపూరి రాఘవయ్య, గోనుగుంట్ల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి శశికళ, వీఆర్వో చారి, రఫీ,స్థానిక మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి మెరిట్ విద్యార్థినికి రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందజేత

### విద్యార్థిని ప్రవల్లికకు నగదు అందించిన ఎంఎల్ఏ బుద్ధప్రసాద్..!



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 31:**
కోడూరు ఎస్సీ కాలనీకి చెందిన పదో తరగతి మెరిట్ విద్యార్థిని బత్తుల ప్రవల్లికకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందించారు. అవనిగడ్డ నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ విద్యార్థులకు దివిసీమ భీమ్ జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఒకరికి రూ.10 వేలు నగదు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం 578 మార్కులు సాధించిన కోడూరు స్వతంత్ర్యపురం హైస్కూల్ విద్యార్థిని ప్రవల్లికకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతుల మీదుగా నగదును అందించి, దుశ్శలువా కప్పి అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి దివిసీమ భీమ్ జీ అసోసియేషన్ నిర్వాహకులు పోలాబత్తిన బిపిన్ చంద్రపాల్, అధ్యక్షులు గోపాలం మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం

# పోలేరమ్మ గుడి కొలుపుల మహోత్సవం ఎమ్మెల్యే







**వేటపాలెం,పెన్ పవర్,మే 31**
వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయితీ నందు పోలేరమ్మ గుడి కొలుపుల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య. గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే









**వేటపాలెం,పెన్ పవర్,మే 31**

వేటపాలెం మండలంలో దేశాయిపేట, వేటపాలెం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ 1వ తేదీన ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా 31 వ తారీకునే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని పెన్షన్దారులు తెలియజేస్తున్నారన్నారు. 31వ తేదీనే పెన్షన్ తీసుకుంటున్న అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదికారులు,తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..



**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్**

ప్రజల ఆశీస్సులే కూటమి ప్రభుత్వానికి శ్రీరామరక్ష ఎలాంటి అంతరాయాలు లేకుండా ముందు రోజే కొనసాగుతున్న ఫింక్షన్ ల పంపిణీ కూటమి ప్రభుత్వంలో సంక్షేమ విప్లవంసంక్షేమం – అభివృద్ధి రెండు కళ్లుగా సుపరిపాలన పారదర్శకత , జవాబుదారీ పాలన కూటమి లక్ష్యం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం గతంలో ఎన్నడూ లేనివిధంగా స్పోజ్ పింఛన్ల పంపిణీ ఘనత కూటమి ప్రభుత్వానిదే జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబూబ్ బాషా , సచివాలయం సిబ్బంది..

## రాష్ట్రాభివృద్ధి.. ప్రజల సంతోషాన్ని జగన్, ఆయన పార్టీ తట్టుకోలేకపోతున్నాయి

**విషప్రచారంపై పూర్తి పేటెంట్ రైట్స్ జగన్ వి.. వైసీపీవే.**

**అబద్ధాలు, అసత్యాలతో ప్రజల్ని నమ్మించి, పబ్బం గడుపుకోవాలన్నదే ఆ పార్టీ నేతల తాపత్రయం.**

**జగన్ ఇంటి పేరు విధ్వంసం ... ముద్దుపేర్లు బ్రదర్ ఆఫ్ గోబెల్స్.... కింగ్ ఆఫ్ లైస్..ఫ్రాడ్స్ ఇన్ ఎక్స్పర్ట్.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 31:**

చిలకలూరిపేట : విధ్వంసం జగన్ ఇంటిపేరు అయితే, బ్రదర్ ఆఫ్ గోబెల్స్, కింగ్ ఆఫ్ లైస్.. ఫ్రాడ్స్ ఇన్ ఎక్స్ప ర్ట్ అనేవి ఆయన ముద్దుపేర్లు. రాష్ట్రాభివృద్ధిని ప్రజల సంతోషాన్నిఏమాత్రం జీర్ణించుకోలేని స్థితిలో జగన్ ఉన్నాడు.. అబద్ధాలు, అసత్యాల పునాదులపై ఏర్పడి అవినీతిలో బతికే పార్టీ వైసీపీ. అటువంటి పార్టీనాయకుల నోటివెంట నిజాలు వస్తాయనుకోవడం అత్యాశే. పింఛన్ల పంపిణీ.. రాజధాని... తిరుమల పవిత్రత..మహానాడు.. పదోతరగతి మూల్యాంకనం సహా.. ప్రతిఅంశంపైనా దుష్ప్రచారమేనా?

విషప్రచారంపై పూర్తి పేటెంట్ రైట్స్ తనకు.. తన పార్టీకే ఉన్నాయని జగన్ నిరూపిస్తున్నారు. పింఛన్ల పంపిణీ సహా... రాజధానిలో వర్షపు నీరు చేరిందని.. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు లేవని.. మహానాడు ఫ్లాప్ అయిందని. పదోతరగతి మూల్యాంకనంలో తప్పులని... ఇలా జరగనవి జరిగినట్టు పనిగట్టుకొని మరీ విషప్రచారం చేయడం వైసీపీనేతలకే సాధ్యమైంది. రాష్ట్రవ్యాప్తంగా తెల్లవారుజాము నుంచే కోలాహలంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది.. వృద్ధులు.. దివ్యాంగులు సహా పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరి ముఖాల్లో వెలుగులు. చీకట్లో బతకడం అలవాటైన వైసీపీ నేతలు ఆ వెలుగులు తట్టుకోలేక నోటికి పనిచెప్పారు. వైసీపీ సానుభూతిపరుల పించన్లు తొలగించారు.. సకాంలో పింఛన్లు ఇవ్వలేని ప్రభుత్వమంటూ పలురకాలుగా విషప్రచారం మొదలెట్టారు. అనర్హులకు పింఛన్లు ఇచ్చిన జగన్ ప్రభుత్వాన్ని కూటమిప్రభుత్వం సమర్థించాలన్నదే వైసీపీనేతల ఆలోచనా? మరోపక్క రాజధాని ప్రాంతంలో వర్షపు నీరు చేరిందని మరికొందరు.. తిరుమలలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని టీటీడీ సరైన సౌకర్యాలుకల్పించలేదని ఇంకొందరి చెడ్డ ప్రచారం. పదో తరగతి పరీక్షలు రాసిన చిన్నారుల మనసుల్ని కూడా కలుషితం చేయడానికి వైసీపీ నేతలు వెనుకాడటం లేదు. ప్రశ్న పత్రాల దిద్దుబాటులో జరిగిన తప్పుల్ని సరిచేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని మంత్రి లోకేశ్ సంబంధిత అధికారుల్ని ఆదేశించినా వైసీపీనేతలు తృప్తిపడటం లేదు. ప్రతి అంశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటూ, ఏదో ఒకరకంగా దుమ్మెత్తిపోయందే జగన్ కు, ఆయన పార్టీ నేతలకు పూటగడవదని, అలా చేయకుంటే తిండీనీరు కూడా వారికి రుచించవని అర్థమవుతోంది. ప్రతీది వైసీపీకి ప్రచారవస్తువే. ప్రజలు.. రాష్ట్రం.. పరిశ్రమలు.. కులం.. మతం... ఇలా. ఆఖరికి దేవుళ్లను కూడా తమ నీతిమాలిన ప్రచారానికి



వాడుకోవడం జగన్ ఆయన బృందానికే చెల్లింది.

**ప్రజల్ని ఆందోళనకు గురిచేసి, వారి మనసుల్లో విషబీజాలు నాటనిదే వైసీపీనేతలకు నిద్రపట్టదు...**

వేసవి సెలవుల దృష్ట్యా పవిత్రమైన తిరుమలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటే, అక్కడ వసతులు లేవని భక్తులు ఇబ్బంది పడుతున్నారన్నది వైసీపీనేతల వాదన. లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీటీడీ యంత్రాంగం పక్కా ప్రణాళికతో చేపట్టే చర్యలు, చేస్తున్నపనులేవీ వైసీపీనేతలకు వారి తోక మీడియాకు కనిపించకపోవడాన్ని ఏమనాలి? గతంలోనూ గోశాలలో గోవులు చనిపోయాయని దుష్ప్రచారం చేసిన వైసీపీనేతలు. తాము అనుకున్నవిధంగా ప్రజలు నమ్మడం లేదని దాన్ని విడిచిపెట్టారు. ఇప్పుడు దర్శన ఏర్పాట్లపై... భక్తుల సౌకర్యాలపై బురదజల్లడం మొదలు పెట్టారు. నిత్యం ఏదో ఒక అంశంపై చిలువలు పలువలుగా ప్రచారం చేసి, ప్రజల్ని ఆందోళనకు గురిచేయందే, వారి మనసుల్లో విషబీజాలు నాటందే వైసీపీ నేతలకు నిద్రపట్టదని అర్థమవుతోంది. వైసీపీ నాయకత్వం.. ఆ పార్టీ నేతలు చౌకరబారు విమర్శలు.... కుటిల రాజకీయాలతోనే మనుగడ సాగిద్దామనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు. 151 నుంచి 11కు వచ్చినా మా పద్ధతి మారదు..మా పంథా ఇలానే ఉంటుంది అంటే .. వారు.. వారి పార్టీ చివరకు ఒకటికో, రెంటికో పరిమితమై క్రమంగా రాష్ట్ర రాజకీయపటం నుంచి కనుమరగవడం ఖాయం. అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## అత్యంత వైభవముగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామివారి కళ్యాణం..



**వేటపాలెం, పెన్ పవర్, మే 31**

వేటపాలెం పరిధిలోని రామన్నపేట పంచాయితీ రామన్నపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణం శనివారం ఉదయం 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగినది. ముందుగా అమ్మవారి పుట్టింటి వారైనా బులసల వారు ఆచార సాంప్రదాయములతో కూడిన పట్టు వస్త్రములు పసుపు కుంకుమలు బహూకరించడం జరిగినది. ఈ కళ్యాణంలో పాల్గొన్న దంపతులు గుంటూరు విష్ణుకుమార్ శివపార్వతి ప్రత్యేక పూజా కార్యక్రమం జరిపి కళ్యాణము చేయడం జరిగినది. కళ్యాణ అనంతరం సుమారు 1600 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం కమిటీ వారిచే దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు రామన్నపేట పరిసర ప్రాంతాల్లో అమ్మవారి స్వామివారి ఉత్సవ విగ్రహాలతో గ్రామ ఊరేగింపు మరియు మరియు మహిళలచే కోలాట కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో పుట్టింటి వారైనా బులసల రామలింగం, లక్ష్మీప్రసాదరావు, వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమల దేవి బండ్ల బాబు, బండ్ల శ్రీనివాసరావు,యారాసు అరుణ్ బాబు, నాసిక జగన్ చల్లా విజయ్ గుత్తి బాలసుబ్రమణ్యం , మహిళా మండలి అధ్యక్షులు గుమ్మడి సుశీల మాజీ ఎంపీటీసీ పిచ్చుక సునీత సబ్జా రాజ్యలక్ష్మి పిచ్చుక వెంకటేశ్వరరావు బండ్ల సురేంద్రబాబు, శ్రీనివాసరావు ఉమామహేశ్వరరావు, కిషోర్, సురేంద్రబాబు, వెంకటేశ్వర్లు బాబురావు సోమశేఖర రావు శ్రీనివాసరావు కుమారస్వామి మొదలగుమ్మ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రముఖ నటుడు, సేవావేత్త సోనూసూద్‌ని కలిసిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు సోనూసూద్ కి వివరించి చిలకలూరిపేటకు ఆహ్వానించిన ఎమ్మెల్యే**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 31:**

చిలకలూరిపేట: నటనతోనే కాకుండా సేవా కార్యక్రమాలతోనూ నటుడు సోనూసూద్ ప్రజల మనసుల్లో నిలిచారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని ట్రైడెంట్ హోటల్లో మాజీమంత్రి నటుడు సోనూసూద్ తో మర్యాదపూర్వకంగా సమావేశమై సేవా కార్యక్రమాలపై మాట్లాడారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సోనూసూద్ కి వివరించారు. తాజాగా చిలకలూరిపేట పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరం గురించి సోనూసూద్ కి ప్రత్తిపాటి తెలియచేశారు. వేలమందికి నేత్రవైద్యసేవలు అందించడంపై సోనూసూద్ సంతోషం వ్యక్తంచేసి, ప్రత్తిపాటిని అభినందించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎప్పుడు స్థాపించింది.. ఇన్నేళ్లలో ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఏ విధమైన సేవలు అందించిందనే వివరాల్ని ప్రత్తిపాటి ప్రజంటేషన్ ద్వారా సోనూసూద్ కి వివరించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవల్ని, నిర్వాహకులకు తన ప్రత్యేక అభినందనలు తెలియచేయాలని సోనూసూద్ ప్రత్తిపాటికి సూచించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కూడా ప్రత్తిపాటి నటుడు సోనూసూద్ కి తెలియచేశారు. వీలుచూసుకొని చిలకలూరి పేటకు రావాలన్న ప్రత్తిపాటి విజ్ఞప్తిపై సోనూసూద్ సానుకూలంగా స్పందించారు. మంచి కార్యక్రమం చేపట్టి, తనకు తెలియచేస్తే తప్పకుండా వస్తానని సోనూసూద్ ప్రత్తిపాటికి తెలియచేశారు.

## ప్రజల ఆశీస్సులే కూటమి ప్రభుత్వానికి శ్రీరామరక్ష

**తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య..**



**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదేశాలతో గుంటూరు తూర్పు నియోజకవర్గం నశిర్ అహ్మద్ గారి సూచనలతో 51 డివిజన్ కార్పొరేటర్ భారతి ఆధ్వర్యంలో శ్రీనగర్ లో 40వ బూతు ఇన్చార్జి జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య పింఛన్లు ఇచ్చే కార్యక్రమం పాల్గొని ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసిన దగ్గర నుంచి ఈరోజు వరకు పింఛన్లు ఒకటో తారీకు లేదా 31 ఇవ్వటం జరిగింది వృద్ధులు వికలాంగులు ఎంతో సంతోషంగా ఉన్నారు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక నెల తీసుకోకపోయినా మూడు నెలలు కలిపి ఒకేసారి తీసుకునే విధంగా వెలుసుబాటు చేసిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది ఎలాంటి అంతరాయాలు లేకుండా ముందు రోజే కొనసాగుతున్న ఫింక్షన్ ల పంపిణీ కూటమి ప్రభుత్వంలో సంక్షేమ విప్లవం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా సుపరిపాలన పారదర్శకత , జవాబుదారీ పాలన కూటమి లక్ష్యం ముఖ్యమంత్రిచంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసంతో ముందుకు వచ్చిందని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు గతంలో ఎన్నడూ లేనివిధంగా స్పోజ్ పింఛన్ల పంపిణీ ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి నాయుడు మధు జనసేన నాయకులు వెంకట్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.